


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 14 జూన్ 2025 పేజీలు 8


ఎలాంటి సమస్యలు తలెత్తకుండా..

# ఎన్‌హెచ్ 65 విస్తరణ



### భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలతో తుది డీపీఆర్ : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, జూన్ 13, మేజర్ న్యూస్ :** విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణలో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తుది డీపీఆర్‌ను పక్కాగా రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ హెచ్ఎఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి విజయవాడ సెక్షన్‌లో మిగతా 2లో...



మెట్రో విజయవాడకు..

## మరో మణిహారం

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమగ్ర రవాణా ప్రణాళిక
- భాగస్వామ్య పక్షాల సూచనలతో దార్శనిక ప్రణాళికకు తుది రూపు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, జూన్ 13, మేజర్ న్యూస్ :** మెట్రో రైలు ప్రాజెక్టు విజయవాడకు మరో మణిహారం కానుందని.. భాగస్వామ్య పక్షాల సలహాలు, సూచనలకు కూడా ప్రాధాన్యమిస్తూ విజయవాడ సమగ్ర రవాణా ప్రణాళిక (సీఎంపీ)కు తుది రూపు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మెట్రో రైలు ప్రాజెక్టు సహా విజయవాడ సమగ్ర రవాణా ప్రణాళికపై శుక్రవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ సమీక్షా సమావేశం నిర్వహించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ 2

## ‘స్వచ్ఛ్ సర్వేక్షణ గ్రామీణ్ - 2025’ స్టేట్ లెవెల్ వర్క్ షాప్



వివరాలు 2లో...



### పేర్ని నానీ.. నీ పాపం పండింది..

# ఇక వదిలేది లేదు

- ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపణలా..?
- 2023లో బదిలీ అయిన తహశీల్దార్ 2024లో పట్టాలెలా ఇచ్చారు..?
- పేదలపై నీకు ప్రేమ ఉంటే 6400 టిడ్కో ఇళ్లు ఎందుకు పాడుబెట్టావ్..?
- సీఆర్‌జెడ్ భూముల్లో పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయి
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది
- తప్పు చేసినోడిని చట్టం వదిలిపెట్టదు..... మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో

### ప్రైవేట్ స్కూల్స్‌లో జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించండి

8లో

## కొండపైన అనధికార కట్టడాలను నిర్మూలించండి



వివరాలు 8లో



# పేర్ని నానీ.. నీ పాపం పండింది.. ఇక వదిలేది లేదు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పేర్ని నాని మతి భ్రమించిందని, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఎన్నో అరాచకాలు, అకృత్యాలకు పాల్పడి నేడు కేసుల భయంతో వణుకిపోతున్నాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. నకిలీ పట్టాల కేసు నుండి తప్పించుకునేందుకు పేర్ని నాని అసత్య ఆరోపణలకు దిగుతున్నాడని ఫైర్ అయ్యారు. పేర్ని నాని చేసిన అవినీతి ఆరోపణలకు మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కౌంటర్ ఇచ్చారు. పేర్ని నాని విచిత్ర వైఖరిపై ధ్వజమెత్తారు. అరెస్టు భయంతో పిచ్చి పిచ్చి ప్రేలాపణలకు పోతున్నాడని ధ్వజమెత్తారు. అరాచకాలకు పాల్పడి, ప్రజల్ని మభ్యబెట్టి బతికిన ఎంతో మంది కాల గర్భంలో కలిసిపోయారన్న విషయాన్ని పేర్ని నాని గుర్తించుకోవాలన్నారు. ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని బుద్ధిమంతుడిలా సభలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసి దాన్ని కప్పిపెట్టుకోవడానికి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని, ఎన్నికల్లో వారసుడిని గెలిపించుకోవాలనే తాపత్రయంతో చేయరాని తప్పులు చేశారన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు దొంగ పట్టాలు సృష్టించి తహశీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి రాయిస్తుంటే నాడు మేం పట్టుకున్నామన్నారు. మేమంతా వెళ్లడంతో వైసీపీ నాయకులు ఆ పట్టాల కట్టలు పట్టుకుని పారిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పు చేయకుంటే పారిపోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని అన్ అబ్జక్షనబుల్ ఎన్ క్రోచ్ మెంట్స్ అంటున్నప్పటికీ అవన్నీ అబ్జక్షనబుల్ ఎంక్రోజ్ మెంట్స్ అని అధికారులు చెబుతున్నారన్నారు. ఖాళీ స్థలాల్లో ఇళ్లు కట్టుకున్న వారికి పట్టాలివ్వడానికి ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయ లబ్ది పొందడం కోసం దొంగ పట్టాలిస్తే వాటిపై విచారణ చేయిస్తుంటే వణికిపోతూ తండ్రీకొడుకులిద్దరూ పారిపోయారన్నారు. తహశీల్దార్ సునీల్ జూన్ 2023నే బాపులపాడు మండలానికి బదిలీపై వెళ్తే 2024 మార్చిలో పట్టాలు సృష్టించారు. ఏడాది క్రితమే వెళ్లిపోయిన వ్యక్తి ఎన్నికల కోడ్ వచ్చే నాటికి ఇక్కడే ఉన్నాడని బుకాయించేందుకు ప్రతయత్నిం చడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడినందునే ప్రజలు దారుణంగా ఓడించారన్నారు. ఎన్నికల సమయంలో తహశీల్దార్ సునీల్ అనపర్తిలో ఎన్నికల డ్యూటీలో ఉంటే బందరులోనే ఉన్నారని చెప్పడం పేర్ని నాని అబద్ధాలకు పరాకాష్ట అని అన్నారు.

**పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కి తినడం వాస్తవం కాదా..?**

పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కి తినడం వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. నీ గోదాములో 8000 బస్తాల బియ్యం మాయమవ్వడం వాస్తవం కాదా..? గోదాము ఎవరి పేరుతో ఉంటే వారిని విచారిస్తారన్న విషయం తెలియదా నిజంగా భార్యపై అంత ప్రేమ ఉంటే పేదల బియ్యాన్ని దొంగతనంగా అమ్ముకునేవాడివి కాదు కదా అన్నారు. గోదాము నుండి కాకినాడ వరకు వెళ్లిన ప్రతి లారీ వివరాలు రికార్డెడ్‌గా ఉన్నా గానీ పేర్ని నాని బుకాయించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పత్రికల్లో వార్తలు రాగానే కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్‌కు పిటీషన్ వేశారన్నారు. అక్కడ గడ్డి పెడితే వెనక్కి వచ్చావు.. అయినా సిగ్గు రాలేదా..? ప్రెస్ మీట్ పెట్టి అడ్డగోలుగా వాగితే హీరో అయిపోతానని భావిస్తున్నావేమో.. రాష్ట్ర ప్రజలందరూ నిన్ను ఒక బఫూన్‌లా చూస్తున్నారని తెలుసుకో అని హెచ్చరించారు. మాయమైన బియ్యంకు రూ.1.70 కోట్లు చెల్లించానని చెబుతున్నావంటే తప్పు చేసినట్లే కదా..? ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులా..? పేదల సొమ్ము దొబ్బితిన్న వారికి ప్రజాక్షేత్రంలో ఉండే అర్హత లేదన్నారు.

**ఇప్పటి వరకు చూసీ చూడనట్లు వదిలేశాం..**

ఇప్పటి వరకు చూసీ చూడనట్లు వదిలేశాం, ఇకపై నిన్ను వదిలే ప్రశక్తే లేదని పేర్ని నాని గుర్తుంచుకోవాలన్నారు. ఎక్కడో జరిగిన కేసుల గురించి మాట్లాడే పేర్ని నాని తాను తప్పు చేయలేదని చెప్పే ధైర్యం ఉందా...? అని ప్రశ్నించారు.

**పేదలపై ప్రేమ ఉంటే 6400 టిడ్కో ఇళ్లును ఎందుకు పడుకోబెట్టావ్..!? :**

పేదల ఇళ్లపై నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే 6400 టిడ్కో ఇళ్లు పేదలకు ఎందుకు పంచలేదు..? శాంక్షన్ లెటర్ ఇచ్చిన వారికి కూడా ఇళ్లు పంచకపోవడం పేర్ని నాని దుర్మార్గానికి నిదర్శనమన్నారు. కపట నాటకాలు చెప్పడం తప్ప ప్రజల గురించి ఏ కోశాన కూడా ప్రేమ లేదన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి కమిషన్లు దండుకున్న వ్యక్తి పేర్ని నాని అని ఆరోపించారు. కరగ్రహారం వద్ద భూసేకరణ పేరుతో డబ్బులు దండుకున్నారని, శ్మశానం భూములు, పోరంబోకు భూములు సహా అన్ని భూముల్లో కూడా ఎకరాకు సగటున రూ.10 లక్షల చొప్పున కమిషన్లు వసూల్ చేసుకున్నారని విమర్శించారు. మీ హయాంలో జరిగిన మెడికల్ కాలేజీ కోసం భూ కొనుగోలులో రూ.8 కోట్ల అక్రమాలు జరిగాయని కాగ్ నివేదికలో పేర్కొందన్నారు. అక్రమాలన్నీ బయటపడతుండడంతో అరెస్టు చేయండి అంటూ సానుభూతి డ్రామాకు తెరలేపారని విమర్శించారు. గిలకలదిండి భూములపై కోర్టులో కేసులు వేశారంటున్న పేర్ని నానిని ప్రశ్నిస్తున్నా.. పేదలకు భూములు కొనుగోలు చేసి అందించండి, అంతే గానీ సీఆర్జెడ్ పరిధిలో భూములిస్తే వారికి పట్టాలు రావని తెలిసీ ఇవ్వడం మోసం చేయడం కాదా..? అవి సీఆర్జెడ్ భూములని కోర్టు పేర్కొనడం, కలెక్టర్ అవి సీఆర్జెడ్ భూములని నిర్ధారించడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బందరు కోట వద్ద గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటికీ పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి పరిస్థితి ప్రజలకు రాకూడదని చెప్పడం తప్పా..? కమిషన్లు దండుకోవడం కోసం ప్రజలతో ఆటలాడతామంటే చూస్తూ ఊరుకోమన్నారు. కుమ్మరిగూడెంలో ప్రజలందరినీ మోసం చేసి ఉద్ధరించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.. ఐదో వార్డు స్ట్రీట్ ఫీల్డ్‌లో లేని సర్వే నెంబర్లు సృష్టించి పట్టాలిచ్చారని, వాటి గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ఎదురుదాడి చేస్తున్నారన్నారు. స్ట్రీట్ ఫీల్డ్‌లో ఎవరికైనా పట్టాలొస్తాయా..? బెరకా మందిర్, కొండపల్లి భవనాలపై కక్ష సాధించడమే లక్ష్యంగా కొట్టించేశావ్. లేని సర్వే నెంబర్లతో పట్టాలివ్వడం ప్రజల్ని మోసం చేసినోళ్లకు పట్టాల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా పేర్ని నానికి లేదన్నారు.బందరు పోర్టును తానే తెచ్చానంటున్న పేర్ని నానిని సూటిగా ప్రశ్నిస్తున్నా.. 2006లో బందరు పోర్టుని అమ్మకానికి పెట్టింది నీవు కాదా? పోర్టును గోగులేరుకు అమ్మకానికి నాకేం అభ్యంతరం లేదని సంతకాలు పెట్టడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బందరు ప్రజలంతా పోరాడి సాధించుకున్నదే పోర్టు అని అన్నారు. 2006లో మా ఉద్యమ ఫలితంగానే పోర్టు ఇక్కడ నిలిచిందని, పోర్టు తేకుంటే ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న మాటలు మరచిపోయావా అని ప్రశ్నించారు. 2014లో కూటమి అధికారంలోకి వచ్చాక ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ పర్చేజింగ్ ద్వారా ఎకరాకు రూ.25 లక్షల నుండి రూ.40 లక్షలు చెల్లించి భూములు సేకరించామని, ముడా ఆధ్వర్యంలో పనులు చేస్తుంటే భూములివ్వొద్దని జగన్ రెడ్డితో ధర్నాలు చేయించారన్నారు. గత ఐదేళ్లు తట్ట మట్టి కూడా బందరు పోర్టులో తీయకుండా నాశనం చేస్తే కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ పనులు మొదలు పెట్టామన్నారు. గత ఏడాది కాలంగా పనుల్ని పరుగులు పెట్టించామని, 2026 జూన్ నాటికి పనులు పూర్తి చేసి పోర్టు కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. బందరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కడుపుబ్బ విమర్శలకు తెరలేపారన్నారు.

**అధికారులను బెదిరిస్తే సహించం :** అధికారుల్ని బెదిరించేలా పేర్ని నాని మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులపై నిందలేయడం ద్వారా ఏం చెప్పాలనుకుంటున్నారు..? పేర్ని నాని అరాచకాలను చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, అసత్య ఆరోపణలు చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బియ్యం మాయం కేసులో విచారించమని కోర్టు ఆదేశిస్తే విచారణకు పిలిచిన పోలీసు అధికారులను తప్పుబడతారా..? చట్ట ప్రకారం నడచుకుంటున్నాం కాబట్టే ఇంత అరాచకాలకు పాల్పడి కూడా మీరు రోడ్లపై ప్రశాంతంగా తిరుగుతున్నారు. మీలా మేము చట్టాన్ని అతిక్రమిస్తే మీ పరిస్థితి ఊహించుకోవడం కూడా కష్టమేనని హెచ్చరించారు. మీ పాపాలన్నీ శాపాలు కాబోతున్నాయని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మంగినపూడి బీచ్‌లో మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. అక్కడేముందని వెకిలి చేష్టలు చేయడం వారి నీచ బుద్ధికి నిదర్శనమన్నారు. పర్యాటకంగా, క్రీడాపరంగా ఆ ప్రాంతానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామన్నారు. గతంలో కోట్ల వ్యయంతో పనులు చేస్తే.. మీరు గాలికి వదిలేశారని, మేము బందరుకి పూర్వ వైభవం కల్పించేలా ఏర్పాట్లు చేస్తుంటే ఎందుకంత కడుపు మంట అని ప్రశ్నించారు. బందరులో జరిగిన మంచి కార్యక్రమాన్ని మెచ్చుకోలేని కుటిల మనస్తత్వానికి పేర్ని నాని వ్యాఖ్యలు నిదర్శనమన్నారు. ఎవరు ఏమన్నా గానీ, బందరు పోర్టుని పూర్తి చేస్తాం. మచిలీపట్నం టూరిజం కేంద్రంగా మంగినపూడి బీచ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. 7000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుస్తామన్నారు. ఎంఎస్ఎంఈ పథకం ద్వారా యువతకు శిక్షణ అందించేలా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ప్రతి మూడు నెలలకు ఒక సారి జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఎంఎస్ఎంఈలకు ముందుకు వచ్చే యువతకు ప్రోత్సహిస్తామని, సుందర నగరంగా మచిలీపట్నాన్ని తీర్చిదిద్దుతాం. చేసిన పాపాలు వెంటాడుతుండడంతోనే పేర్ని నాని నిద్రల్లేని రాత్రులు గడుపుతున్నాడన్నారు. దొంగపట్టాలు, బియ్యం దొంగతనం వంటి పాపాలు పేర్ని నానిని వదలవు. బినామీల పేర్లతో, అత్తమామల పేరుతో, అనుయాయుల పేరుతో భూములు బదలాయించుకున్నారని, ఎక్కడ ఎంత దోచుకున్నావో ప్రతి లెక్కా బయటకు రాబోతోందన్నారు. బందరు ప్రతిష్టను ప్రపంచ పటంపై చూపించడమే నా ముందున్న తక్షణ కర్తవ్యం. బందరు పోర్టు పూర్తి చేయడం, ఇన్లాండ్ వాటర్ వేస్ ద్వారా అమరావతికి అనుసంధానించడం, మెడికల్ కాలేజీ సహా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మా కష్టమే అని అన్నారు. అధికారంలో ఉన్నంత కాలం దోచుకోవడం తప్ప పేర్ని నాని నియోజకవర్గానికి గానీ, జిల్లాకు గానీ చేసిందేమీ లేదు. ఇంత వయసొచ్చినా ఇంకా నిందారోపణలు చేసి తప్పించుకుంటామంటే కాలం వదిలి పెట్టదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ సమావేశంలో బండి రామకృష్ణ, మోటుమోరి బాబా ప్రసాద్,గోపు సత్యనారాయణ, కుంచె నాని, ఇలియాస్ పాషా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మెట్రో విజయవాడకు మరో మణిహారం

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఏపీఎంఆర్‌సీఎల్ డిప్యూటీ సీజీఎం పి.రంగారావు కూడా హాజరైన ఈ సమావేశంలో తొలుత సిస్ట్రా ఎంవీఏ కన్సల్టింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి అంకుశ్ మల్హోత్రా సీఎంపీ ముసాయిదాను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వచ్చే 25-30 సంవత్సరాల నగర అవసరాలను సైతం పరిగణనలోకి తీసుకొని రూపొందించే దార్శనిక ప్రణాళికను సీఎంపీగా పేర్కొంటామని, విజయవాడ ప్రణాళికకు సంబంధించి ట్రాఫిక్, కుటుంబ సర్వేను పూర్తిచేశామన్నారు. భౌగోళిక స్థితిగతులు, ట్రాఫిక్, రవాణా పరిస్థితులు, రవాణా మౌలిక వసతులు, భవిష్యత్తు జనాభా, ట్రావెల్ డిమాండ్ తదితరాల ఆధారంగా సీఎంపీ ముసాయిదాకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. విజయవాడతో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించి రహదారుల నెట్‌వర్క్, ప్రజా రవాణా, మార్గాలు, రిజిస్టర్డ్ వాహనాలు తదితర అంశాలతో పాటు రహదారి ప్రమాదాలను సైతం విశ్లేషించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నవ రాజధాని అమరావతికి గేట్‌వేగా ఉన్న విజయవాడ సమగ్రాభివృద్ధిలో భాగంగా జనాభా అవసరాలకు అనుగుణంగా రవాణా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ రూపకల్పన తుదిదశకు చేరుకుందని.. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పోలీస్, ఆర్టీసీ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, నగరపాలక సంస్థ తదితర భాగస్వామ్య పక్షాల సలహాలు, సూచనలు తీసుకునేందుకు వీలుగా ఈ సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఇదే విధంగా మెట్రో రైలు ప్రాజెక్టు విజయవాడ నగరానికి గొప్ప ఆస్తి అని.. ఫేజ్-1 కారిడార్ 1ఏ (గన్నవరం-పీఎన్‌బీఎస్), కారిడార్ 1బీ (పీఎన్‌బీఎస్-పెనమలూరు) భూ సేకరణ ప్రక్రియకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కృష్ణా జిల్లా పరిధిలోని మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాల్లో అన్ని సహాయసహకారాలు అందించడం జరుగుతుందని ఆ జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. సమావేశంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి, డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్‌హెచ్ 65 విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్ హెచ్ 65 రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించడం శుభపరిణామన్నారు. అయితే ప్రాజెక్టు రూపొందించడంలో అన్ని శాఖల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రాజెక్ట్ రిపోర్ట్ పక్కాగా ఉండాలన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సమస్యను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విస్తరణలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రధాన వాణిజ్య, పరిశ్రమ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు ఎక్కువగా ఉండటంతో వ్యాపార వాణిజ్య కూడల్లుగా ప్రసిద్ధి చెందుతున్నాయన్నారు. ఎన్ హెచ్ 65 రహదారిలోని తెలంగాణ రాష్ట్రం మందోళ్ళ గూడెం గ్రామం నుండి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా నందిగామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుండి గుంటుపల్లి విలేజ్ వరకు 266 కిలోమీటర్లను ఆరు లైన్ల రహదారిగా విస్తరించనున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే గుర్తించిన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్స్ వద్ద విస్తరణలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మేజర్, మైనర్, వంతెనలు, అండర్ పాస్ లు, రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలు టోల్ ప్లాజాలు, బస్ బే, ట్రక్ లేబైలు తదితర నిర్మాణాలలో సంబంధిత శాఖలను ముందుగా సంప్రదించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి వరకు హెవీ ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని విస్తరణ ఉండాలన్నారు. బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడాన్ని తక్షణమే పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులను పార్లమెంట్ సభ్యులు ఆదేశించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్మెంట్ పూర్తయిందని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఆరు లైన్ల రహదారి విస్తరణలో సంబంధిత శాఖల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీపీఆర్ రూపొందించడం జరిగిందన్నారు. శాఖల సమన్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విస్తరణకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, డిసిపి ట్రాఫిక్ ఎం. కృష్ణమూర్తి నాయుడు. యన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, ఆర్ అండ్ బి ఎస్ఈ జీబీ భాస్కరరావు, సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

# కమ్మ సంఘం వారు చేస్తున్న సేవలు అనిర్వచనీయం...



## ప్రోత్సాహకం చిన్నదా పెద్దదా అనేది పక్కన పెడితే దాని ద్వారా కలిగే స్ఫూర్తి వెలకట్టలేనిది

### ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జూన్ 13, మేజర్ న్యూస్:** పట్టణం కమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం నియోజకవర్గస్థాయిలో ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నియోజకవర్గ టాపర్‌గా, మండల టాపర్, స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో బహుమతుల (ప్రోత్సాహకాల)ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తో కలిసి అందజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ నాడు విద్యావ్యవస్థలో ఎన్నో నూతన విధివిధానాలను తీసుకువస్తూ దేశంలోనే ఉత్తమమైన మార్కు వేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు యువనేత నారా లోకేష్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు, ఈరోజు గవర్నమెంట్ జిల్లా పరిషత్ స్కూల్లో విద్యను అభ్యసించి ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా రాణిస్తు బహుమతులను అందుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు నా శుభాకాంక్షలు, ఆశీస్సులు ఇటీవల నియోజకవర్గంలో టాపర్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులతో విమాన ప్రయాణం నూతన అనుభూతిని కలిగించడమే గాక అనేకమంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మీ మేధ శక్తికి పదును పెట్టండి, జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మీ విద్యతోనే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేస్తూ కమ్మ సంఘం వారు చేస్తున్న సేవలు అభినందనీయం. విద్యార్థినీ విద్యార్థులలో ఈ ప్రోత్సాహకం సరికొత్త నూతన ఉత్సాహానికి నాంది పలుకుతుందని ఈ సందర్భంగా వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కమ్మ సంఘం పాలకవర్గ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చెయ్యండి.. ప్రాణాలు కాపాడండి..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ రక్త దాన దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా వ్యాప్తంగా రక్తదానం అధిక సార్లు చేసిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రజలు రక్త దానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అపోహలను తొలగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణలను కాపాడండి అని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలని, అవసర సమయంలో రక్తం మనిషి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. కృత్రిమంగా తయారు చేయలేని ఏకైక పదార్థం మానవ రక్తమే అని అన్నారు. యువత రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కోరారు. ఇప్పటివరకు అత్యధికంగా రక్తదానం చేసిన వారిలో ముగ్గురిని శాలువాతో సన్మానించారు. తిరుమణి మురళి (77 సార్లు), విజయ్ కుమార్ (74 సార్లు), విజయలక్ష్మి దేవి (8 సార్లు) రక్తదానం చేసినందుకు జి జి హెచ్ సూపర్డెంట్ అభినందించారు. పౌష్టికాహారం లోపంతో శాస్త్ర చికిత్సలు, ప్రసూతి సమయంలో మహిళలకు రక్తం అవసరం అవుతుందని అలాంటి సమయంలో దానం చేసిన రక్తం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రక్తదాన కార్యక్రమం నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల్లో అపోహలను తొలగించి రక్త దానం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్య శాఖ ఎయిడ్స్, టీబి అండ్ లెప్రసీ అధికారి అంబటి వెంకటరావు, ప్రొఫెసర్ అండ్ పెథాలజిస్ట్ డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ గీతా వాణి, డాక్టర్ పావని, న స్వచ్ఛంద సంస్థ శ్వేత ఆకూరి,నిలపాల పనీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన, అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం



**నందిగామ, జూన్ 13, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కార్యాలయం. 11 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన అవినీతి రహిత పరిపాలన పేదల సంక్షేమ పరిపాలన సబ్కా సాత్ సబ్కా విశ్వాస్ సబ్కాప్రాయాస్ అనే నినాదంతో పేద ప్రజలందరి కి పక్కా ఇల్లు మరుగుదొడ్ల నిర్మాణం జల జీవన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి ఉచిత రేషన్ బియ్యం అంగన్వాడీ ద్వారా పిల్లలకు బాలింతలకు పౌష్టికాహారం ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా వైద్య సదుపాయం ఎయిమ్స్ హాస్పిటల్స్ సబ్సిడీ లోన్స్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సిసి రోడ్స్ డ్రైనేజీ వ్యవస్థలు ఎల్ఈడి లైట్స్ స్మశానవాటికలు రైతులకు ఎరువుల సబ్సిడీలు, పంట పెట్టుబడి రుణం బ్యాంకుల ద్వారా పెన్షన్ పథకాలు విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల కుల వృత్తుల వారికి లోన్ సౌకర్యాలు ప్రతి ఊరిలో రైతు భరోసా కేంద్రాలు సచివాలయాలు గ్రంథాలయాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు సర్వ శిక్ష అభియాన్ క్రింద స్కూల్ బిల్డింగ్స్ నేషనల్ హైవేస్ ఎయిర్పోర్ట్ మెడికల్ కాలేజీలు భారతదేశ మిలటరీ వ్యవస్థ అన్ని రంగాలలో మోడీ ప్రభంజనం సృష్టిస్తూ దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి రావడానికి కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అలాగే దీక్షిత్ భార సంకల్పయాత్ర ప్రజా పోరు వన్ ప్రజా పోరు టు ప్రజా పోరు త్రీ స్టీటుకార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలని అమ్మ పేరుతో మొక్కలు నాటాలని దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని 21 యోగా డే పురస్కరించుకొని యోగ కార్యక్రమాలను నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమి సర్కార్ కి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య., ఇంచార్జ మాదల రమేష్., కో - కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు,. పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు., చందర్లపాడు మండల అధ్యక్షులు గుత్తా బాలకృష్ణ., కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు., పైలా సురేష్. అన్నేపాక శ్రీకాంత్. అవ్వరు బుల్లబ్బాయి,. మీడియా ఇంచార్జ బండారు కేదార్నాథ్ శర్మ., బోనం రామిరెడ్డి,. పులిపాటి లక్ష్మణరావు., పో రుగంటి నరసింహారావు. ముఖపాటి నరసింహారావు గోనెల సత్యనారాయణ. బుర్ర వెంకట్రావు., ఆదిలక్ష్మి., బేగం., వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## విశాఖలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్‌నకు శంకుస్థాపన చేసిన ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** టాటా మెమోరియల్ సెంటర్‌తో (టీఎంసీ) కలిసి విశాఖపట్నంలో హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో కొత్త భవంతి నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఐసీఐసీఐ బ్యాంక్ ప్రకటించింది. సుమారు 3.9 లక్షల చ.అ. విస్తీర్ణంలో, అత్యుత్తమ మెడికల్ టెక్నాలజీతో ఏర్పాటయ్యే ఈ అధునాతన కేంద్రం నిర్మాణానికి రూ. 550 కోట్ల పైగా మొత్తానికి కమిట్‌మెంట్‌తో ఐసీఐసీఐ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. ఎనిమిది అంతస్తుల ఐసీఐసీఐ ఫౌండేషన్ బ్లాక్ ఫర్ చైల్డ్ అండ్ బ్లడ్ క్యాన్సర్ కొత్త బిల్డింగ్ అందుబాటులోకి వచ్చాక ఏటా 3,000 మంది పేషంట్లకు సేవలందించేందుకు ఉపయోగపడుతుంది. తూర్పు భారతదేశంలోనే అత్యుత్తమ స్పెషలైజ్డ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రాల్లో ఒకటిగా నిల్చేలా రూపొందిస్తున్న ఈ కొత్త భవనంలో 215 పైగా పడకలు ఉంటాయి. అన్ని అనుమతులకు లోబడి 2027 నాటికి ఇది పూర్తవుతుందని అంచనా. ఐసీఐసీఐ బ్యాంక్ సీఎస్ఆర్ విభాగమైన ఐసీఐసీఐ ఫౌండేషన్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ దీన్ని అమలును పర్యవేక్షిస్తుంది.

## ఫాదర్స్ డే సందర్భంగా తండ్రి శ్రేయస్సు కోసం ఆలోచనాత్మక బహుమతి




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ ఫాదర్స్ డేకు మీ తండ్రికి ఎల్లప్పుడూ తోడుగా ఉండే రక్షణను బహుమతిగా ఇవ్వండి. ఈ ఫాదర్స్ డే, ఆయనను ప్రతిరోజూ రక్షించే బహుమతితో, అదే శ్రద్ధ కోల్గేట్ టోటల్ అడ్వాన్స్‌డ్ హెల్త్‌ను ఆయనకు అందించండి. అత్యాధునిక డ్యూయల్ జింక్ ప్లస్ అర్జినిన్ (డీజెడ్ఏ) టెక్నాలజీతో తయారు చేసిన, 130 కన్నా ఎక్కువ గ్లోబల్ పేటెంట్ల మద్దతుతో, కోల్గేట్ టోటల్ అడ్వాన్స్‌డ్ హెల్త్ సూక్ష్మక్రిముల వృద్ధిని మూడు రెట్లు మరింత సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. చిగుళ్ల సమస్యలు, గార, సెన్సిటివిటీ వంటి 8 దంత సమస్యలను అవి ప్రారంభం కావడానికి ముందే నివారిస్తుంది. ఇది నాన్న ఎప్పుడూ చేసే విధంగా, తెరవెనుక ఉంటూ కష్టపడి పనిచేసే ప్రోయాక్టివ్ కేర్. దాని సొగసైన, రిఫ్రెష్డ్ లుక్, సైన్స్-ఆధారిత ఫార్ములాతో, ఇది ఆయన శ్రేయస్సు కూడా ముఖ్యమని తండ్రికి గుర్తు చేయడానికి ఒక సరళమైన, అలాగే, అర్థవంతమైన మార్గం. ప్రపంచాన్ని నమ్మకంగా ఎలా ఎదుర్కోవాలో నేర్పించిన వ్యక్తికి రిఫ్రెషింగ్, సులభమైన పూర్తి నోటి సంరక్షణ దినచర్య కోసం ప్రతి బ్రష్‌తో ప్రభావవంతమైన శుభ్రత కోసం రూపొందించిన కోల్‌గేట్ టోటల్ లేదా కోల్‌గేట్ విజిబుల్ వైట్ ఓ2 టూత్ బ్రష్‌తో దీన్ని అందించండి.

## దేశవ్యాప్తంగా ఇసుజు ఐ-కేర్ మాన్సూన్ సర్వీస్ క్యాంప్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉత్తమ సర్వీస్, యాజమాన్య అనుభవాన్ని అందించాలనే ఇసుజు యొక్క అంకితభావాన్ని పునరుద్ఘాటించుటకు జరిగే నిరంతర ప్రయత్నాలలో, ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్, ఎస్‌యూవి శ్రేణి కొరకు దేశవ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ మాన్సూన్ క్యాంప్' ను నిర్వహిస్తుంది. ఈ సర్వీస్ క్యాంప్ వినియోగదారులకు అద్భుతమైన ప్రయోజనాలు దేశమంతటా ఈ వర్షాకాలంలో సమస్య రహితమైన డ్రైవింగ్ అనుభవం కొరకు నివారణాత్మక నిర్వహణ చెక్స్ ను అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడింది. ఈ మాన్సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్?లెట్స్ లో ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు ఏర్పాటు చేయబడుతుంది. ఈ సమయంలో వినియోగదారులు వారి వాహనాల కొరకు ప్రత్యేక అఫర్లు, ప్రయోజనాలను అందుకోవచ్చు.

## విమాన ప్రమాద మృతులకు నివాళి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ వి ఎల్ క్రాంతి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల ఆత్మ శాంతికి విద్యార్థులతో కలిసి మౌనం పాటించారు. విమాన ప్రమాద మృతులకు విద్యార్థినీ విద్యార్థులు కళాశాల సిబ్బంది సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలి










## ఘంటసాలలోని బౌద్ధ స్తూపం వద్ద ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహణ

### కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, అధికారులు, ప్రజలు..

### ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు నిర్వహించిన యోగా శిక్షకులు

**ఘంటసాల మేజర్ న్యూస్ :** ప్రతి రోజు యోగా సాధన చేసి శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమములు ఒక నెల పాటు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఘంటసాల మండలంలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల గ్రామంలోని బౌద్ధ స్తూపం వద్ద యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారికే చంద్రశేఖరరావు ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు ఆసనాలు వేసేందుకు వీలుగా బౌద్ధ స్తూపం వద్ద పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు. కార్యక్రమంలో అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి పవిత్రమైన బౌద్ధారామంలో యోగా కార్యక్రమం నిర్వహించడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. అంత విశిష్టత కలిగిన యోగ గొప్పతనాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. దాదాపు 2 వేల సంవత్సరాల క్రితం బౌద్ధ ధర్మాన్ని ఇతర దేశాలకు వ్యాపింపచేయడంలో ఘంటసాల బౌద్ధ క్షేత్రమునకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నాడు యోగాను అనుసరించడం వల్లే గౌతముడు బుద్ధుడు అయ్యాడని, ధ్యానముద్రలో ఉన్న గౌతముని ప్రతిమలే అందుకు నిదర్శనం అన్నారు. యోగాన్ని, ధ్యానాన్ని అనుసరించడం వల్లే గౌతమ బుద్ధుడు జ్ఞాని అయ్యాడని ఆయన పేర్కొన్నారు. యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా త్వరలో నియోజకవర్గంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో జల యోగ కార్యక్రమం నిర్వహిస్తామని శాసనసభ్యులు తెలిపారు. డిఆర్ఓ కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. యోగాను ప్రతిరోజు సాధన చేయడం ద్వారా ఆరోగ్యంపై పెట్టే ఖర్చులు తగ్గించుకోవచ్చని, యోగ సాధనకు రూపాయి ఖర్చు కూడా అవసరం లేదని, చిన్నపాటి స్థలంలో సాధన చేస్తూ ప్రయోజనం పొందవచ్చన్నారు. ప్రజలందరూ యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని, వారి జీవనశైలిలో భాగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ యోగ విన్యాసాలతో బాల బాలికలు చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా యోగశిక్షకులు, చిన్నారులను అతిథులు శాలువాతో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, అవనిగడ్డ సబ్ డివిజన్ డిఎస్పీ టి విద్యశ్రీ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి రామలక్ష్మణరావు, మెప్మా పిడి సాయిబాబు, ఎంపీడీవో సుబ్బారావు, తహసిల్దార్లు విజయ ప్రసాద్, హరినాథ్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ జావేద్ ఖాన్, యోగ గురువులు మద్దాల చింతయ్య, నాగరాజు, శేష ప్రసన్న, డ్వాక్రా మహిళలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో శారీరకంగా మరింత శక్తివంతం...








### పరిశ్రమల్లో "వర్క్ బిఫోర్ యోగ" అమలు చేయండి...

### యోగ సాధన ప్రయోజనాలను అందరికీ తెలియజేద్దాం...

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, జూన్ 13, మేజర్ న్యూస్ :** పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తి లభిస్తుందని పరిశ్రమలలో పనికి ముందు కొంత సమయం యోగాసనాలకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పరిశ్రమికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ యోగాసనాలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి మరింత శక్తి చేకూరుతుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా గత 24 రోజులుగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజు కనీస సమయాన్ని యోగ సాధనకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు చర్యలు తీసుకుని, యోగాను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా కార్మికులు ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు.మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కార్మిక సోదరసోదరీమణులు కృషిచేయాలన్నారు. ప్రతిఒక్కరూ దిన చర్యలలో యోగా సాధన భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శరీరక శ్రమ అధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో తేలిందని యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు. నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని, ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె. కనకదుర్గా, ఫెడరేషన్ అఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మురళికృష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామార్స్ జిల్లా కో- ఆర్డినేటర్ రాజామణి, జెఆర్‌డి టాటా అసోసియేషన్ చైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జిఎం బి. సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాస రావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామల్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో- ఆర్డినేటర్ డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.



### యోగాంధ్ర సందర్భంగా కృష్ణానదిలో జల యోగా...

**నాగాయలంక మేజర్ న్యూస్ :** యోగాంధ్ర-2025 సందర్భంగా స్థానిక కృష్ణానదిలో జల యోగా చేశారు. శుక్రవారం నాగాయలంకలోని శ్రీరామ పాద క్షేత్ర తీరాన యోగా గురువులు యోగా సాధనా సామర్థ్యంతో నదీజ లాల్లో తేలియాడుతూ యోగా ఆసనాలు వేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ తిలకించి అభినందించారు. తహసీల్దార్ హరనాథ్, ప్రముఖులు మండవ బాలవర్ధిరావు, తలశిల రఘుశేఖర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### ఉన్నత విద్య ద్వారానే సామాజిక హోదా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉన్నత విద్య ద్వారానే సామాజిక హోదా, పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.శుక్రవారం ఎస్విఎల్ క్రాంతి కళాశాల విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ స్టార్ ప్రతిభ అవార్డులు సాధించిన కే పావని, హుమేరాలను సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అవార్డులు సాధించిన విద్యార్థినులను శాలువాలతో సత్కరించారు. ఇంటర్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను సైతం శాలువాలు పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు, కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





**నందివాడ,మేజర్ న్యూస్:** రైతులకు పెద్దపీట వేస్తూ.. అనేక పథకాలు, రాయితీలను అందిస్తూ.. లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తూ.. వారి అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం కంకిపాడు రోడ్డులో గల చంద్రయ్య డ్రైన్ పరివాహక పంట పొలాల్లో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా పేద ఎరుకపాడు, బేతవోలు, పరివాహక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.పలు అంశాలపై రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము, వారికి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చంద్రయ్య డ్రైన్ కట్ట పటిష్టంగా లేకపోవడంతో వరదలు వచ్చిన ప్రతిసారి గండ్లు పడి పంటలు మునుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. చంద్రయ్య డ్రైన్ పరివాహక రైతుల సమస్యలపై తనకు అవగాహన ఉందని.... కట్టపటిష్టానికి ఇప్పటికే 10 లక్షలతో అంచనాలు రూపొందించామని త్వరలో ఆ పనులు మొదలవుతాయని రైతులతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని ఎన్నికల ముందు వారి సమస్యలను ప్రత్యక్షంగా చూశానన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇప్పటికే ఆ దిశగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రణాళిక బద్ధ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి విజయవంతంగా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు. గత వైకాపా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ సుబ్బారావు, కూటమి నాయకులు దారపు రెడ్డి మనీశ్వర రావు, దారపురెడ్డి శేషు, గూడపాటి రాజు,కడవకల్లు ఆంజనేయులు, మండపాక గంగయ్య, అనంతదాసు సుబ్రహ్మణ్యం, రాజనాల సురేష్, వాసుపల్లి ఉమ శంకర్,కటికల కళ్యాణ్, చిన్నబాబు,ఆదం, మోహన్, కమల బాబ, బేతవోలు, ఎరుకపాడు, సి పూడి గ్రామాల రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డీజీ లక్ష్మి పథకం పై అవగాహన, శిక్షణా కార్యక్రమం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా - విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకట నారాయణ, డీజీ లక్ష్మి పథకం పై కొత్తగా ఎన్నుకున్న డీజీ లక్ష్మిలకు అవగాహన, శిక్షణా కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) మాట్లాడుతూ, ఈ కార్యక్రమములో కొత్తగా ఎన్నుకున్న డీజీ లక్ష్మిల కొరకు కస్టమర్ సర్వీస్ సెంటర్స్ (సీఎస్సీఎస్) ఏర్పాటుకు సంబంధించి ఒక్కొక్క ఎస్-ఎల్ఎఫ్ నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేశారని, డిగ్రీ అర్హత ప్రమాణంగా వీరిని ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు వారికి శిక్షణ తరగతులు నిర్వహించి డిజి లక్ష్మీ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు, వారికి బయోమెట్రిక్ డివైస్ ను కూడా అందించడమే కాకుండా ఏవిధంగా ఉపయోగించాలో తెలియ జేసారూ. ఎనుకున్న ఈ-శ్రమ సర్వ్ ద్వారా అసంఘటిత కార్మికులకు సర్వే చేయనున్నారు అని అన్నారు. ట్రైనింగ్ సమయం పూర్తయిన తర్వాత వారికి లాగిన్ వచ్చే విధంగా చూసి తద్వారా సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సీఎస్సీ సెంటర్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సర్వీసులు అన్ని అందించబడతాయన్నారు. డిజి లక్ష్మీ ద్వారా దాదాపు 200 సర్వీసులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సర్వీసులను ప్రజలకు చేరువ చేసేందుకు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మూడు సర్కిల్ లో ఉన్న 450 సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ సేవలను విజయవాడ నగర పాలక సంస్థ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమము కు గౌరవ. ప్రాజెక్ట్ ఆఫీసర్, డా. ఫణి కుమార్ టి.ఈ., సుజాత టి.ఈ., సి.ఎస్.సి. డిస్ట్రిక్ట్ కో ఆడిటర్. బాజీ షాహీద్., రెడ్డి లత డి.ఆర్.పి., ద్రాక్షాయని డి.ఇ.ఓ లు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ లాగుతుంటే కదులుతున్న అధికారుల అవినీతి డొంక?

**జగజ్జీవన్ జ్యోతి పథకం" దుర్వినియోగం పై**


**సమాచార హక్కు చట్టం కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్**

**పిర్యాదుపై విజిలెన్స్ విచారణ?**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేద దళితల ఉచిత విద్యుత్ "జగజ్జీవన్ జ్యోతి పథకం" దుర్వినియోగం పై సమాచార హక్కు చట్టం కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ పిర్యాదుపై విజిలెన్స్ విచారణ రాష్ట్రం మొత్తంలో విద్యుత్ శాఖలో వివిధ ప్రాంతాల్లో డివిజన్, మండలాల పరిధిలో అధికారులు అవినీతికి పాల్పడుతూ అనర్హులకు లబ్ధి చేకూరుస్తున్నారని ప్రధానంగా ఆరోపిస్తున్న శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి జి. విజయానంద్ కు ఫిర్యాదు చేసిన శ్రీనివాస్ గౌడ్ ఇదే అంశం పై రాష్ట్ర లోకాయుక్త కు సైతం ఫిర్యాదు జగజ్జీవన్ జ్యోతి పథకంలో అవినీతి పై రాష్ట్ర ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జాయింట్ డైరెక్టర్ హోదాలోని ఐపీఎస్ అధికారితో విచారణకు ఆదేశించిన ఆదేశించిన ప్రభుత్యం.బడుగువర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన జగజ్జీవన్ జ్యోతి పథకం దుర్వినియోగం జరిగిన ఘటనపై విజిలెన్స్ శాఖ దృష్టి సారించింది. ఈ వ్యవహారాన్ని ద్వారా వెలుగులోకి తెచ్చిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం తోట్లవల్లూరు మండలంలోని దేవరపల్లి లో ఆంధ్ర ప్రదేశ్ ట్రెఫ్ట్ స్క్వాడ్ ఎలక్ట్రికల్ విజిలెన్స్ విజయవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.గంగాభవాని నేతృత్వంలో ఏపీ.టీ.ఎస్. అధికారుల విచారణ నిర్వహించారు. గ్రామంలో అక్రమంగా ఈ పథకానికి చెందిన విద్యుత్ సర్వీసు దుర్వినియోగం జరుగుతున్నట్టు గుర్తించిన విజిలెన్స్ అధికారులు ఆ విద్యుత్ కనెక్షన్ ను తొలగించారు. ఈ విషయంలో అధికారుల పాత్ర అవినీతి అంశంపై విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రీకల్ విజిలెన్స్ అధికారి ఆర్.దాస్ ఫిర్యాదుదారుడైన జంపాన శ్రీనివాస్ గౌడ్ ను కలిసి స్టేట్మెంట్ను రికార్డ్ చేసుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దళితులలో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకునేలా సాంఘీక సంక్షేమ శాఖ, విద్యుత్ శాఖల ద్వారా లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది తెలిపారు. కానీ కొందరు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతూ అనర్హులకు దళితుల ఉచిత విద్యుత్ ను ఇతర వర్గాలకు లబ్ధిచేకూర్చుతూ పెద్ద ఎత్తిన అవినీతిని తెరలేపుతున్నారని ఆరోపించారు. పేదల సంక్షేమ పథకాలపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా వదిలేసినట్లయితే, అసలైన లబ్ధిదారులు ఇలాగే నష్టపోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిస్తున్నారు. దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సి ఉండగా, దేవరపల్లి గ్రామంలో బహిరంగంగా వేరొకరికి కేటాయించిన అధికారులు అవినీతికి అడ్డుపడుతోందని తెలిపారు.ఇది కేవలం ఒక్క ఉదాహరణ మాత్రమే, ఇటువంటి అనేక దుర్వినియోగాలు రాష్ట్రవ్యాప్తంగా, జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ ఆరోపిస్తున్నారు.లోకాయుక్త, రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాలతో మొదలైన విజిలెన్స్ విచారణతో అన్ని జిల్లాలలో జోరుగా జరుగుతున్న జగజ్జీవన్ జ్యోతి పథకం దుర్వినియోగం అధికారుల అక్రమార్జన బయటకు వస్తుంది అన్నారు. పథకాలు ప్రజలకు నిజంగా ఉపయోగపడాలంటే, అవి కేవలం ప్రచార సాధనంగా కాకుండా, పారదర్శక వ్యవస్థతో అమలు చేయాలని శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు.







## అత్యంత వైభవంగా శ్రీకొండలమ్మకు లక్ష మల్లెల పూజ

**అర్చకులు శివసంతోష్ శర్మ, 21 మంది ఋత్విక్కుల పూజాదికాలు**

**అమ్మవారికి మల్లెపూవులతో అర్చనచేసిన ఈఓ కొండలరావు దంపతులు**

**పూజలో పాల్గొన్న భక్తులకు, సేవకులకు భోజనాలు, తీర్థప్రసాదాలు**

**గుడ్లవల్లేరు జూన్ 13 మేజర్ న్యూస్ :** మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం లక్ష మల్లెల పూజ కార్యక్రమము అత్యంత వైభవముగా జరిపారు. భక్తులు, సేవకులు, మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొనగా, దేవస్థానం అర్చకులు ఆర్.శివ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో 21 మంది ఋత్విక్కులు పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు మూలవర్లకు పంచామృతాలు, 12 రకముల పండ్ల రసములతో అభిషేకము జరిగినది. అనంతరం శ్రీ అమ్మవారికి మల్లెపువ్వులతో అర్చనా కార్యక్రమం జరిగింది. పూజలో పాల్గొన్న భక్తులకు, ఉయ్యూరు పరిసర ప్రాంతముల నుండి విచ్చేసిన సేవకులకు భోజనములు ఏర్పాటు చేయటమైనది. కార్యక్రమంలో భక్తులందరికి మంత్రపుష్పము, తీర్థప్రసాదముల వినియోగము జరిగినదని ఆలయ కార్య నిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన చాలా బాధాకరం సర్ధార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి లండన్‌కు బయలుదేరిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, కుప్పకూలిపోవడం ఊహించని ప్రమాదం ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అని అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ అన్నారు.

## దివి ఎడమ కరకట్ట అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివి ఎడమ కరకట్ట అభివృద్ధికి రూ. 2,49,92,000లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్కాథానిక ర్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సరైన పర్యవేక్షణ, నిర్వహణ లేక పెద్ద సైజు వర్షపు నీటి గండ్లతో తీవ్రంగా దెబ్బతిన్న సముద్రపు, కృష్ణానది కరకట్టలు ఇటీవల కృష్ణానదికి సంభవించిన భారీ వరదలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. సముద్రపు, కృష్ణానది కరకట్టలు అభివృద్ధి చేసి ఎత్తు పెంచాలని తాను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ సమస్య తీవ్రతను తాను సభ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కృష్ణానదికి పదిహేను లక్షల క్యూసెక్కుల వరదలు వచ్చినా తట్టుకునేలా నది, సముద్రపు కరకట్టలను పూర్తిగా అభివృద్ధి చేసి, ఎత్తు పెంచి, రోడ్డు నిర్మించాలని తాను ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా దివి లెఫ్ట్ ఫ్లడ్ బ్యాంక్ కోడూరు మండలం ఉల్లిపాలెం బ్రిడ్జి వద్ద నుంచి హంసలదీవి పుష్కర ఘాట్ వరకు కృష్ణానది కరకట్ట పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృష్ణా డెల్టా సిస్టం చీఫ్ ఇంజినీర్ హెడ్ ద్వారా రూ. 2,49,92,000లు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. తమ విజ్ఞప్తి మేరకు ఈ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.

## 6458 మంది రైతులు వేలిముద్ర ధృవీకరించుకోండి

**గుడ్లవల్లేరు జూన్ 13 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 గాను 6458 మంది అర్హుల జాబితా ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల లాగిన్ లో పొందు పరచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సునీల్ తెలిపారు. అర్హులైన 6458 మంది ప్ రైతులు తమ దగ్గరలోని రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుని వద్ద ఈనెల 20వ తారీకు లోపల రైతు యొక్క వేలిముద్రలు ద్వారా వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఈ విధంగా వేలిముద్ర ద్వారా వెరిఫికేషన్ చేయించుకున్న వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడం జరుగుతుందని, కాబట్టి అర్హులైనవారు త్వరితగతిన వెరిఫికేషన్ చేయించుకోవాలని ఏఓ సునీల్ రైతులను కోరారు.



## విమాన ప్రమాదంలో సుమారు 290 మంది మృతి చెందడం బాధాకరం

**నందిగామ, జూన్ 13, మేజర్ న్యూస్:**అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం తీవ్ర బాధాకరం అందునా సుమారు 290 మంది మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతిని కలగ చేసిందని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు వారి కార్యాలయంలో తెలియజేస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమినేతలతో కలిసి చనిపోయిన మృతులకు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం చాలా విషాదకరమని ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ.. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు. గాయపడ్డ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని.. వారి కుటుంబాలకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శుక్రవారం అవనిగడ్డలోని ప్రభుత్వ హైస్కూలులో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం కింద స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌లను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామన్నారు. ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతి ఏటా పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రోత్సాహాలు, సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీపీ తుంగల సుమతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ దివి శ్రీనివాసరావు, హెచ్‌ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజం కోసమే ఆదర్శ వివాహాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కుల రహిత సమాజం కోసమే ఆదర్శ వివాహాలు ప్రోత్సహించాలని దుమ్ము ప్రచారకులు దోవా గోవర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వార బోధిసత్వ డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ గౌతమ బుద్దుని సాక్షిగా తరుణ్ కుమార్, రోహిత లకు కులాంతర ఆదర్శ వివాహం అర్పించినట్లు గోవర్ధన్ తెలిపారు. గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామానికి చెదిన వదువరులకు వివాహ కర్త దమ్మ మహామాత్ర దోవా గోవర్ధన్ బి ఎస్ ఐ జిల్లా ఉపాధ్యాక్షులు ఆదర్శ వివాహం జరిపించారు. సమాజంలో కుల వ్యవస్థను నిర్మూలించడానికి కులాంతర వివాహాలు ఒక ముఖ్యమైన మార్గమని డాక్టర్ బిఆర్ అంబెడ్కర్, స్థాపించిన (టి బి ఎస్ ఐ) ద్వారా ఆయన చూపిన మార్గంలో ఆదర్శ వివాహం జరిపించినట్లు గోవర్దన్ తెలిపారు.

# నగరంలో ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ అత్యవసర కార్యవర్గ సమావేశం




**విజయవాడ** మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ అత్యవసర కార్యవర్గ సమావేశం గాయత్రీ నగర్ లోని ఆంత్రా హోటల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీ మెట్ట నాగరాజు మాట్లాడుతూ... అసోసియేషన్ అధ్యక్షుడు రామిశెట్టి వీర స్వామి ఇటీవల కొత్తగా "ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్" అనే పేరుతో మరో అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పటికే ఒక అసోసియేషన్ ఉన్న సమయంలో, అదే అసోసియేషన్ కు అధ్యక్షుడిగా ఉన్న ఆయన మరో సంఘాన్ని ఏర్పాటు చేయడం సరైన చర్య కాదని వ్యాఖ్యానించారు.

ఈ నేపథ్యంలో రామిశెట్టి వీర స్వామి అధ్యక్ష పదవికి రాజీనామా చేయగా, అసోసియేషన్ ఆ రాజీనామాను వెంటనే ఆమోదించిందనీ తెలిపారు. మూడునెలల్లో పదవీకాలం ముగియనున్న పరిస్థితిలో, ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొత్త సంఘం ఏర్పాటు చేశారని అభిప్రాయపడ్డారు. అసోసియేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినందున రామిశెట్టి వీర స్వామిని అసోసియేషన్ నుండి తొలగించేందుకు కార్యవర్గం తీర్మానం చేసి ఆమోదించిందని వెల్లడించారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పర్వతనేని రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన తాను నూతన కార్యవర్గం ఏర్పడే వరకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తారని నూతన అధ్యక్షుడు పర్వతనేని రవి తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యనిర్వాక కార్యదర్శి రఘువీర్, రాష్ట్ర కోశాధికారి పూర్ణచంద్, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అన్నదానానికి విరాళాలు



**జగ్గయ్యపేట, జూన్ 13, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో జరుగుచున్న నిత్య అన్నదాన పథకమునకు ఖమ్మం వాస్తవ్యులు గోనుగుంట్ల చైతన్య భార్గవ్ కావ్యలు 25,116, జగ్గయ్యపేట వాస్తవ్యులు రాటకొండ గోపాల్ చందనలు వారి కుమార్తె ఇషిత పేరున 10,116 రూపాయలు విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వారికి అందజేశారు. వారికి శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేష వస్త్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్ సిబ్బంది పాల్గొన్నారు. అని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలియజేసినారు.

## లక్ష్మీ భార్గవికి టిడిపి శ్రేణుల శుభాకాంక్షలు



**నందిగామ, జూన్ 13, మేజర్ న్యూస్:** సి.డి.పి.ఓ.గా (అంగనవాడి) బాధ్యతలు తీసుకున్న లక్ష్మి భార్గవి ని శాలువాతో సత్కరించి బొకే అందజేసి టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెడి సురేష్, మనబోతోల శ్రీరామ, కొండూరు నరసింహారావు, రాటకొండ రమణ,అన్నం బుచ్చిబాబు, నాయకులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు నివాళులు



**నందిగామ, జూన్ 13, మేజర్ న్యూస్:** పట్టణంలోని టౌన్ నాలుగో వార్డ్‌లో గురువారం జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు ఇవాళ అర్పించారు. సుమారు 200 మందికి పైగా మృతి చెందటం చాలా బాధాకరం వారందరికీ ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబాలు మనోధైర్యంతో ఉండాలని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ మారం అమరయ్య చిరుమామిళ్ల శ్రీనివాసరావు బిజెపి పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు పబ్బతి సీతారామ గుప్త. రజియా బేగం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంగళాపురంలో జంగిల్ క్లియరెన్స్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మంగళాపురంలో పంచాయతీ ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. పెదకళ్లేపల్లి గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు, కంప పెరిగిపోవటంతో జేసీబీ సహాయంతో వాటిని తొలగింపచేశారు. సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు పనులను పర్యవేక్షించారు.

## తరగతుల తరలింపుపై ఎంపిడిఓను కలసిన కౌతరం వాసులు



**గుడ్లవల్లేరు జూన్ 13 మేజర్ న్యూస్ :** నూతన విద్యా విధానంలో గుడ్లవల్లేరు మండలం కౌతరం పెద్ద దళితవాడలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్లో మూడు నాలుగు ఐదు తరగతులు వేరే స్కూలుకి తరలించడాన్ని నిరసిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు శుక్రవారం ఎంపిడిఓ విజయసారధిను కలసి వినతిచేసారు. అలా తరలించొద్దు మా తరగతులు మాకే ఉంచండి అని రెండు నెలలుగా మొర్ర పెట్టినా తరగతులు తరలించడం ఏమిటంటూ మండల విద్యాశాఖపై ఆగ్రహిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు గుడ్లవల్లేరు మండల కార్యాలయానికి చేరుకున్నారు. ఎంఈఓలు అందుబాటులో లేకపోవడంతో సమస్యని ఎంపిడిఓ సారధికి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమారి, అరుణ కుమారి, భార్గవి, పద్మశ్రీ, దుర్గాభవాని, నాగిని, రత్నకుమారి, కృపాంజలి, కొండ, ప్రతాప్, రాజశేఖర్, లలిత, వీరబాబు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75రోజులుగా ఉచిత తాగునీరు సరఫరా



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండలం, నాగాయలంక మండలాలలో కోడూరు మండలం చింతకోళ్ల, నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలలో మన శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మంచినీటిని సరఫరా చేస్తున్నారు. శుక్రవారం తీర గ్రామాల దాహం తీర్చేందుకు నలభై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా కోడూరు మండలం చింతకోళ్ల, నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలకు తాగునీరు అందచేశారు.

## ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉన్నత విద్యావంతులుగా ఎదగండి



**పెదపారుపూడి జూన్ 13 మేజర్ న్యూస్:** కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను చలసాని రమేష్ చౌదరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. అలాగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నుంచి పదివేల రూపాయలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.హరి కిషోర్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ గొరిపర్తి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యూ నుంచి ఐక్యూ జెడ్10 లైట్ జూన్ 18న ఆవిష్కరణ




**విజయవాడ, జూన్ 13, మేజర్ న్యూస్ :** అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ, జూన్ 18న ఐక్యూ జెడ్10 లైట్ 5జిని ప్రారంభించనుంది. చురుకైన జీవనశైలి ఉన్న విద్యార్థులు, వినియోగదారుల కోసం నిర్మించబడిన ఐక్యూ జెడ్10 లైట్ రోజువారీ అవసరాలను నిర్వహించడానికి రూపొందించబడింది. ఇది తరగతులకు హాజరు కావడం, కనెక్ట్ అయి ఉండటం వీడియోలను ప్రసారం చేయడం, రీల్స్ ద్వారా స్క్రోల్ చేయడం, ప్రయాణంలో గేమింగ్ చేయడం లేదా బహుళ యాప్‌లతో మల్టీ టాస్కింగ్ వంటివి. నమ్మదగిన రోజంతా బ్యాటరీ జీవితం, మృదువైన 5జి కనెక్టివిటీతో, ఇది మీ రోజువారీ హడావిడి, వినోద కోరికలకు అనుగుణంగా ఉంటుంది. 6000ఎంఏహెచ్ బ్యాటరీని ప్యాక్ చేస్తున్న జెడ్10 లైట్ 5జి పోర్టబిలిటీపై అల్ట్రా-ఎండ్యూరెన్స్‌ను అందిస్తుంది. ఐక్యూ జెడ్10 లైట్ అనేది సెగ్మెంట్‌లోని అతిపెద్ద బ్యాటరీ 5జి స్మార్ట్‌ఫోన్1. తరగతులకు హాజరు కావడం, అసైన్‌మెంట్‌లను పూర్తి చేయడం నుండి కంటెంట్‌ను బ్రౌజ్ చేయడం లేదా స్నేహితులతో కనెక్ట్ అవ్వడం వరకు, బ్యాటరీ పూర్తి రోజు వైవిధ్యమైన వినియోగానికి మద్దతు ఇచ్చేలా రూపొందించబడింది.దీని ప్రధాన అంశం మీడియాటెక్ డైమెన్సిటీ 6300 5జి ప్రాసెసర్ అప్‌గ్రేడ్ చేయబడిన ఆక్టా-కోర్ ఆర్కిటెక్చర్‌తో అత్యంత శక్తి-సమర్థవంతమైన 6ఎన్ఎం చిప్‌సెట్‌తో ఐక్యూ జెడ్10 లైట్ లాగ్-ఫ్రీ, మల్టీ టాస్కింగ్ అనుభవాన్ని అందిస్తుంది. 50ఎంపి సోనీ ఏఐ ప్రధాన కెమెరా, డెప్త్-బేస్ట్ ఎఫెక్ట్‌ల కోసం 2ఎంపి సెకండరీ లెన్స్ ఉన్నాయి. ఇది రోజువారీ ఫోటోగ్రఫీ అవసరాల కోసం 5ఎంపి ఫ్రంట్ కెమెరాతో కూడా వస్తుంది. అంతేకాకుండా, ఇమేజ్ ఎడిటింగ్, ఉత్పాదకత పనులకు సహాయపడటానికి ఇది అనేక ఏఐ-ఆధారిత సాధనాలతో అమర్చబడి ఉంటుంది. ఏఐ ఎరేస్ ఫోటోల నుండి ఎంచుకున్న అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. అయితే ఏఐ ఫోటో ఎన్‌హాన్స్ ముఖ స్పష్టతను మెరుగుపరచడం, పాత లేదా అస్పష్టమైన చిత్రాలను పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకుంది. పత్రాల చిత్రాలను స్పష్టమైన డిజిటల్ కాపీలుగా మార్చడానికి ఏఐ డాక్యుమెంట్ మోడ్ కూడా అందుబాటులో ఉంది.ఇది టైటానియం బ్లూ, సైబర్ గ్రీన్ రెండు రంగులలో అందుబాటులో ఉంటుంది.'మేక్ ఇన్ ఇండియా' పట్ల ఐక్యూ యొక్క నిబద్ధతను కొనసాగిస్తూ, ఐక్యూ జెడ్10 లైట్ వివో యొక్క గ్రేటర్ నోయిడా సౌకర్యంలో తయారు చేయబడుతుంది. అలాగే, దాని విలువైన కస్టమర్లకు ఇబ్బంది లేని అమ్మకాల తర్వాత సేవా అనుభవాన్ని నిర్ధారించడానికి, ఐక్యూ కస్టమర్లు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 670o కంపెనీ యాజమాన్యంలోని సేవా కేంద్రాలను సందర్శించవచ్చు.

## ముగిసిన రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ భూనీలాపరివార సమేత శ్రీ రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు గత ఎనిమిది రోజులుగా వైభవ వేదంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ఈవో ఎం సత్య ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో, శుక్రవారం భారీ మహా అన్న సమారాధన జరిగింది. భక్తులు స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించి తరించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సత్యప్రసాద్ బాబు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గరుడ సేవా సమి తి సభ్యులు చిట్టి కుమారి ఆధ్వర్యంలో సేవలందించారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరకాని పరబ్రహ్మం, మాజీ చైర్మన్ వాడపల్లి బాలాజీ, కూటమి నాయకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు శుక్రవారం జాతీయరహదారి (బైపాస్) వెంబడి మొక్కలు నాటారు. 3498వ రోజు స్వచ్ఛ సేవలో తెల్లవారుజామున హైవే పక్కన 70 నీడనిచ్చే మొక్కలను, 30 పూలమొక్కలను నాటి నీరుపోశారు. స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ డాక్టర్ పద్మావతి దంపతుల సారథ్యంలో కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పదేళ్ల స్వచ్ఛఉద్యమంలో చల్లపల్లి పరిసర ప్రాంతాల్లో ఇప్పటికి 30వేలకు పైగా మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నారు.

## విమాన ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం



**పెదపారుపూడి జూన్ 13 మేజర్ న్యూస్:** అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంపై పామర్రు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నల్ల బ్యాడ్జీలతో ప్రమాద సంఘటన మృతులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 242 మందితో అహ్మదాబాద్ నుండి లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించని సంఘటన అన్నారు. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలిందన్నారు. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు దేశం బాసటగా ఉండవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల పేర్లు ప్రదర్శన



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల, దేవరకోట, ఘంటసాల పాలెం తదితర రైతు సేవ కేంద్రాల లో అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారుల పేర్లను మండల వ్యవసాయ అధికారి కే మురళీకృష్ణ ఆధ్వర్యంలో పేర్లను నోటీసు బోర్డ్‌లో ప్రదర్శించారు. ఏవో మాట్లాడుతూ జాబితాలో పేరు ఉన్న ప్రతి రైతు కచ్చితంగా రైతు సేవ కేంద్రంను సంప్రదించి 20 లోపు వేలిముద్ర వేయాలన్నారు. వేలి ముద్రల వేయని యెడల అన్నదాత సుఖీభవ పథకం తాలుకు లబ్ధి రైతు బ్యాంకు ఖాతాలో జమ కాబడదన్నారు. రైతులందరూ ఆధార్ కార్డు తీసుకుని సమీపంలోని రైతు సేవా కేంద్రంను సంప్రదించాలని కోరారు. వి ఏ ఏ లు రైతులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, జూన్ 13, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. ఈ రోజు ఉదయం 07:00 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గన్నవరం మొత్తం ఏరియా, సుబ్బారావు నగర్, మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, బీబీ గూడెం, గోపరపు గూడెం స్టేట్ స్కూల్, చిక్కవరం ఇండస్ట్రీస్, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## మాజీ ఎంపీ మృతికి చల్లపల్లి పంచాయతీ పాలకవర్గం సంతాపం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి రాజా కుమారులు, బందరు మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడుప్రసాద్ మృతి తీరనిలోటని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం ఉదయం చల్లపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంకినీడుప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లపల్లి రాజ వంశీయులు ప్రభువులుగానే కాక ప్రజాప్రతినిధులుగానూ ప్రజలకు ఎంతోసేవ చేశారని సర్పంచ్ తెలిపారు. ఎస్టేట్ దేవాలయాల ట్రస్టీగా, చల్లపల్లి రాజా విద్యాసంస్థ కరస్పాండెంట్గా అంకినీడుప్రసాద్ ఆలయాల అభివృద్ధికీ, పేదల విద్యాభివృద్ధికీ ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో పివి. మాధవేంద్రరావు, వార్డుసభ్యులు అంబటి భువనేశ్వరరావు, మీర్ రిజ్వాన్, షేక్ సిలార్, అల్లంశెట్టి రంగనాయకమ్మ, రావులపల్లి విజయ మనోజ్ఞమారి, కంతేటి నళిని, షేక్ జమీల, శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెదపారుపూడి పాలకేంద్రం అధ్యక్షునిగా పునుకొల్లు ఏకగ్రీవ ఎన్నిక



**పెదపారుపూడి జూన్ 13 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని పాల సేకరణ కేంద్రం అధ్యక్షుడిగా పునుకొల్లు రత్న ప్రసాద్(నాని) 4వ విడత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డైరీ) పాలకవర్గ సభ్యునిగా పనిచేస్తున్న ఆయనను తిరిగి సంఘంలోని సభ్యులు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ పశు పోషకులకు, యాజమాన్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి కష్టనష్టాలు లేకుండా పనిచేస్తానన్నారు. పశు పోషకులకు పాలకు తగిన గిట్టుబాటు ధర యాజమాన్యం అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనమీద నమ్మకముతో అధ్యక్షునిగా 4వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పమిడిముక్కల జూన్ 13 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో జరిగిన పులి రవికిషోర్ కుమారుని నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు తో కలిసి చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాఘవులు భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల జూన్ 13 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురజాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఈడే వీర రాఘవులు మరణించగా స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతోపాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మహేశ్వరపురం గ్రామ సర్పంచ్



**పామర్రు జూన్ 13 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం మహేశ్వరపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ జువ్వనపుడి రాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. పామర్రు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనకు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెదపారుపూడి మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో సర్పంచ్ రాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు చాట్ల రమేష్, దగ్గుపాటి ఫణికుమార్ పాల్గొన్నారు.

## జాహ్నవిరాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో సత్తాచాటిన చల్లపల్లి విద్యార్థినిలు




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఈనెల 9,10,11 తేదీల్లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో చల్లపల్లి సుబ్బు తైక్వాండో వారియర్స్ అకాడమీ విద్యార్థులు సత్తాచాటారు. అండర్ – 14 బాలికల విభాగంలో సిహెచ్. సాత్విక బంగారు పతకం, అండర్ 11 బాలికల విభాగంలో ఎస్.మనస్వి, కె.కెజియా సిల్వర్ మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థినిలను, కోచ్లు కె.సుబ్బు, ఎస్.జాహ్నవిలను కృష్ణాజిల్లా తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి పి. ఈశ్వర్ అభినందించారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో

# 'స్వచ్ఛ్ సర్వేక్షణ గ్రామీణ్ - 2025' స్టేట్ లెవెల్ వర్క్ షాప్





## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడలోని స్కూల్ అఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆడిటోరియంలో నిర్వహించిన "స్వచ్ఛ్ సర్వేక్షణ గ్రామీణ్ -2025 " స్టేట్ లెవెల్ వర్క్ షాప్‌లో రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుంచి జెడ్ పి సీఈవోలు, సూపరింటెండెంట్ ఇంజినీర్ రూరల్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ అధికారులు,డిస్ట్రిక్ట్ పంచాయితీ ఆఫీసర్స్, డ్రింకింగ్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ కమిటీ కన్సల్టెంట్స్ హాజరైన ఈ కార్యక్రమానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈసారి స్వచ్ఛ్ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్ లలో "సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్",డైరెక్ట్ అబ్జర్వేషన్" "సిటిజన్స్ ఫీడ్ బ్యాక్" పాటు "ఫంక్షనాలిటీస్ అఫ్ అసెట్స్" ని నాలుగో పారామీటర్ గా జత చేసారని ఈ నాలుగు కేటగిరీలలో వచ్చే మార్కులని ఆధారంగా చేసుకునే ర్యాంక్ లని ఇవ్వడం జరుగుతుందని పట్టాభిరామ్ స్పష్టం చేసారు.గత ప్రభుత్వం రూరల్ ఏరియా శానిటేషన్ పై దృష్టి సారించక పోవడం వలన గత స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వే ర్యాంకింగ్స్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అట్టడుగున 12 వ స్థానం లో నిలిచిందని పట్టాభి రామ్ తెలిపారు.గత ప్రభుత్వం రూరల్ ఏరియా శానిటేషన్ పై దృష్టి సారించక పోవడం వలన గత స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వే ర్యాంకింగ్స్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అట్టడుగున 12 వ స్థానం లో నిలిచిందని పట్టాభి రామ్ తెలిపారు. అలాగే జిల్లాల వారీగా వచ్చిన ర్యాంక్ లలో మొదటి యాభై ర్యాంక్ లలో ఆంధ్ర ప్రదేశ్ కి సంబంధించి ఒక్క జిల్లా కూడా లేదని ఇది నిజంగా దురదృష్టకరమని ఈ పరిస్థితి నుంచి మనం మెరుగుపడాలని పట్టాభిరామ్ తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు ప్రతి నెల మూడవ శనివారం "స్వరాంధ్ర -స్వచ్ఛఆంధ్ర" దినోత్సవం గా ప్రకటించి రాష్ట్రం లోని వివిధ విభాగాలలో పని చేస్తున్న అధికారులు,ప్రజలు అందరితో కలిసి ఫీల్డ్ లెవెల్ లో వర్క్ చేస్తున్నారని పట్టాభి రామ్ తెలిపారు.గతం లో మాదిరిగా కాకుండా సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి ఒక దీర్ఘకాలిక పరిష్కారం కనుకొనే దిశగా ప్రణాళికలు రచిస్తూ పని చేస్తున్నామని,ఇప్పుడున్న పంచాయితీ రాజ్ అండ్ రురల్ డెవలప్మెంట్ లో మంచి అధికారులు ఉన్నారని వారికి జిల్లా స్థాయిలో ఉన్న మీ అందరి సహకారం తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పట్టాభిరామ్ తెలిపారు.దేశం లోనే మొట్ట మొదటిసారిగా రాష్ట్రం లో సర్క్యులర్ ఎకానమీ పాలసీని తీసుకువస్తున్నామని అలాగే రీసైక్లింగ్ పార్క్ కూడా ఏర్పాటు చేస్తునామని శ్రీపట్టాభిరామ్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో,జిల్లా స్థాయిలో మంచి ర్యాంక్ లని సాధించేందుకు మా తరపు నుంచి కావలసిన పూర్తి సహకారం అధికారులకి ఉంటుందని అలాగే బెస్ట్ పెర్ఫార్మన్స్ కనబరచిన వారికి సీఎం చంద్రబాబు చేతులమీదుగా అవార్డు అందించడం జరుగుతుందని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఈ వర్క్ షాప్ అనంతరం మీ మీ జిల్లా స్థాయిలో వర్క్ షాప్ లు ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో ఉన్న అధికారులందరికీ అవగాహన కల్పించి ఈ సంవత్సరం జరిగే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్ లో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలనీ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ కోరారు. ఈ వర్క్ షాప్ లో పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ కృష్ణ తేజ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎం డి.అనీల్ కుమార్ రెడ్డి, ఆర్ డబ్ల్యూయస్ సీఈ హరిరామ్ నాయక్,అడిషనల్ డిప్యూటీ కమీషనర్ సుధాకర్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్స్ ఊర్మిళ,అర్జున్ రావు పాల్గొన్నారు..

# ఎడ్లంకలో అగ్ని ప్రమాదం పూరిల్లు దహనం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్లంక లో గ్రామానికి చెందిన మునిపల్లి బాలస్వామి నివాసం పూర్తిగా కాలి బూడిదైంది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో మంటలు చలరేగగా, ఈ ప్రమాదంలో పాత టేకు కలప, పూర్వ కాలపు బీరువా, పలు వస్తువులు కాలి బూడిదైయ్యాయి, మనవరాలు డెలివరీకి వెళ్లడంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన ప్రాణనష్టం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ ఘటన స్థలానికి వచ్చి పరిశీలించి మాట్లాడుతూ బాలస్వామి ఊరిలో అందరి గౌరవపరమైన వ్యక్తి అని నివాస గృహం కాలిపోవడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని గోవర్ధన్ భరోసా ఇచ్చారు. గోవాతో పాటు మునిపల్లి మోహనరావు, నలిగిల ఆనంద్, వాసు ఉన్నారు.

# కొండపైన అనధికార కట్టడాలను నిర్మూలించండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల క్షేమమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని, కొండపైన ఉన్న అనధికార కట్టడాలను నిర్మూలించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్, పంజా సెంటర్, చిట్టినగర్, కేవల్ రావు పార్క్, సివిఆర్ ఫ్లై ఓవర్, పైపుల్ రోడ్, అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొండపైన అనధికార కట్టడాలను నిర్మూలించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలకు ఎటువంటి భంగం కలగకుండా ఉండేందుకు విజయవాడ నగర పాలక సంస్థ తీసుకుంటున్న చర్యలు తూచా తప్పకుండా అందరూ పాటించాలని అధికారులను ఆదేశించారు. వన్ టౌన్ లో బ్రిడ్జి వద్ద కూలిన గోడను చూసి త్వరగా మరమ్మతులు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, గోడ నిర్మాణం పూర్తయ్యేలోపు వెంటనే మెష్ వేసి ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కె ఎల్ రావు రోడ్, కేవెల్ రావు పార్క్ ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని, పారిశుద్ధ్య కార్మికులు ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిఆర్ ఫ్లైఓవర్ కింద ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ పరిశీలించి, గత కొంతకాలంగా చేస్తున్న డీసిల్టింగ్ ప్రక్రియ కృషి కనపడుతోందని అవుట్ఫాల్ డ్రైన్ కొంతవరకు పరిశుభ్రంగా ఉందని, మరోవైపు జెసిబి తో వ్యర్థాలను తీస్తున్న పనులు కనబడుతున్నాయని, అధికారులందరూ నిత్యం ఇలాగే ప్రతి అవుట్ ఫర్ డ్రైన్ లలో ఈ కృషి పెడితే కచ్చితంగా డీసిల్టింగ్ ప్రక్రియ విజయవంతమై రోడ్డుపైన నీటి నిల్వలు లేకుండా చూసుకోగలమని అన్నారు. నిజాంపేట్, గాంధీ హిల్ ఔట్ ఫాల్ డ్రైన్ ల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



### ప్రైవేట్ స్కూల్స్‌లో జర్నలిస్ట్ పిల్లలకు

# 50% ఫీజు రాయితీ కల్పించండి

**మంత్రి కొల్లు రవీంద్రను కోరిన మచిలీపట్నం మీడియా మిత్రులు**

**మీడియా మిత్రుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి**

**ఫీజు రాయితీకై కలెక్టర్ అండార్స్ చేసిన మంత్రి**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని మచిలీపట్నం మీడియా మిత్రులు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో తక్షణమే ఫీజు రాయితీ ఉత్తర్వులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. అలాగే 6వ తరగతి పైబడిన జర్నలిస్టుల పిల్లలకు విద్యాశాఖ ద్వారా ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మచిలీపట్నం మీడియా మిత్రుల విజ్ఞప్తి పై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. ఫీజు రాయితీ, పాఠ్య పుస్తకాల పంపిణీ చేసే కలెక్టర్‌కు అండార్స్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మీడియా మిత్రులు మంత్రి రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

# పీ4 విధానం అమల్లో భాగస్వాములు కావాలి

**సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రా సాకారానికి చేతులు కలపాలి**

**జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, జూన్ 13, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాకారానికి స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని, అదేవిధంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా పీ4 విధానాన్ని అమలుచేస్తోందని.. ఈ విధానం అమలుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. శుక్రవారం ఏపీ రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావుతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కొత్త మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ డా. జి.సమరం, వైస్ ఛైర్మన్ వెలగా జోషి, సభ్యులు కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తు కార్యాచరణను డా. జి.సమరం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయమని.. సరైన కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీని జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కొత్త కార్యవర్గం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డా. టి.విజయలక్ష్మి, బి.బాబ్జి, డా. ఎం.అనూరాధ, డా. కె.రమేష్, కె.జయరాజు, కేవీ శ్రీనివాసరావు, ఎం.బలరామ్, బి.సుధాకర్, ఎన్.జోషి తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999